W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
12-2-2026



# ఓటేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు.



# సింగరేణి కొత్త సీఎండిగా బుద్ధప్రకాష్



## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

సింగరేణి పూర్తిస్థాయి సీఎండీగా జ్యోతి బుద్ధప్రకాష్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. సింగరేణి సంస్థ సీఎండీగా 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ శాఖలో కార్యదర్శిగా సేవలందించిన డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను ఆ బాధ్యతల నుంచి బదిలీ చేసింది. సింగరేణి సీఎండిగా ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వహిస్తున్న కృష్ణ భాస్కర్ ను ఆ బాధ్యతల నుంచి విడుదల చేశారు. డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలనా రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి. జిల్లా కలెక్టర్‌గా, ఎన్నికల విభాగంలో ఉన్నత బాధ్యతలు నిర్వహించారు. రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేశారు.

05

కొత్తగూడెం, మహా




# క్లీన్ స్వీప్



## ఏడుకు ఏడు.. కాంగ్రెస్ దే దౌడ్..

- మునిసిపాలిటీలన్నీ హస్తగతమే
- కార్పోరేషన్‌లోనూ వార్ వన్ సైడే
- అధికారపార్టీదే హవా అంటున్న ఎగ్జిట్ పోల్ ట్రెండ్స్
- ఫలించిన మంత్రుల వ్యూహాలు..
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి సక్సెస్



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 7 మున్సిపాలిటీలు ఉండగా.. వాటన్నింటిని అధికార పార్టీనే హస్తగతం చేసుకునే అవకాశముందని ట్రెండ్స్ చెబుతున్నాయి. ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉండడమే కాంగ్రెస్‌కు కలిసొచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 18 నుంచి 20 స్థానాలు, బీఆర్ఎస్‌కు 5 నుంచి 6 స్థానాలు, సీపీఐకి 4 నుంచి 5, సీపీఎం, బీజేపీలకు ఒక్కో స్థానంలో గెలిచే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. – ఖమ్మం, భద్రాద్రి మహా

05



04

# పుర పోరు ప్రశాంతం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్గా అప్గ్రేడ్ ఆయన తరువాత తొలిసారిగా కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.



04

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం సందర్శించారు. కొత్తగూడెం, ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందో బస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

మహా పత్రిక



## న్యాయ కళాశాల విషయములో స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలి సోందే వీరయ్య

**భద్రాచలం మహా:** భద్రాచలం ఐటిడిఏ ధర్నా చౌక్ లో న్యాయ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్తో గత ఆరు రోజులుగా రిలే దీక్షలు కొనసాగుతున్నా యని ఈయొక్క దీక్షను ఉద్దేశించి ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సోందే. వీరయ్య మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాల కాలం నుండి షెడ్యూల్ ఏరియా ఏజెన్సీలో 2000 సంవత్సరం నుండి 2003 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐటీడీఏ లకు ప్రత్యేక స్పెషల్ డిఎస్సి ద్వారా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించారని వీఆర్వో. టీచర్ పోస్ట్ అంగనవాడి. ఫారెస్ట్ డిపార్ట్. మెంట్ పోలీసు డిపార్ట్మెంట్ తదితర శాఖలలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు అప్పటి ఉద్యమ నాయకుల స్ఫూర్తితోనే ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈనెల 26వ తేదీ నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే లా కళాశాల మంజూరు కోసం జీరో అవర్లో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఏకైక లక్ష్యం ఒకటే భద్రాచలంలో ఒక న్యాయ కళాశాల మంజూరు చేస్తే ఈ ప్రాంత నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని గుర్తు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ. సున్నం సుబ్బయ్య.. ఎం హైమావతి. శిమిడి సుజాత. కే సీతారత్నం. కే రమాదేవి. ఎస్ స్వాతి. ఏ మహేశ్వరి. పూజారి జయమ్మ.ారాధ. వి రాధ. ఎస్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 70ను తక్షణమే రద్దు చేయాలి



**భద్రాచలం మహా:** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 70ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు భద్రాచలం పట్టణంలో విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భద్రాచలంలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం నుండి దమ్మక్క విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి, జీవో నెంబర్ 70 రద్దు చేయాలనే నినాదాలతో న్యాయవాదులు ఐక్యంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీకి ప్రజలు కూడా మద్దతు తెలుపడం గమనార్హం. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసల శ్రీనివాసచారి మాట్లాడుతూ, జీవో నెంబర్ 70 కారణంగా 29 ఏజెన్సీ మండలాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే మొబైల్ కోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని, ఆ కోర్టుకు తగిన శిక్షణ పొందిన అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే మొబైల్ కోర్టు సమర్థవంతంగా పనిచేయాలంటే తగిన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక నిధులు, అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఎం.వి. ప్రసాద్ రావు, కొడవలి శ్రీనివాసన్, గొ డపర్తి నాగరాజు, శ్రీమన్నారాయణ, టీ. చైతన్య, ఆవులూరి సత్యనారాయణ, మస్తాన్ బాబు, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, ముత్యాల కిషోర్, అరుణశ్రీ, రమా లలిత, సాధనపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## స్పర్శ్ కుష్టు అవగాహన ఉద్యమం ప్రారంభం



**మణుగూరు, మహా :** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా మణుగూరులో స్పర్శ్ కుష్టు అవగాహన ఉద్యమం బుధవారం ప్రారంభించారు. మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. దేహంపై ఎక్కడైనా రాగి రంగు మచ్చలు కనిపించి ఆ భాగంలో స్పర్శ అనుభూతి లేకపోతే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సునీల్ సూచించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ నగర్లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు జానకి, ప్రిన్సిపాల్ రాంప్రసాద్, సిబ్బంది కృష్ణ, సౌభాగ్య, సుమ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములు స్వాధీనం ఆపాలి

### తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్



**బూర్గంపహాడ్ మహా:** ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వి భూములు స్వాధీనం చేసుకోవడాన్ని వెంటనే ఆపాలని, సాగులో ఉన్న గతంలో సర్వే చేసిన ఆదివాసుల పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నం చంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం బూర్గంపాడు మండలం కృష్ణసా గర్ పంచాయితీ బట్టిగూడెం ఆదివాసుల పోడు భూముల్లో కందకాలు తవ్వడానికి వచ్చిన జెసిబి యంత్రాన్ని ఆదివాసిలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. పోడు సాగుదారులైన ఆదివాసీలకు తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా పున్నశీ చంద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఫారెస్ట్ అధికారు లతో విసిగి వేసారి న ఆదివాసులు టిఆర్ఎస్ ను ఓడించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోడు భూములన్నిటికీ పట్టాలు ఇచ్చి సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆదివాసులు ఏజెన్సీలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని గుర్తు చేశారు. కొంతకాలం పాటు సైలెంట్ గా ఉన్న ఫారెస్ట్ అధికారులు ఇటీవల పోడు భూములలో హడావుడి చేస్తూ.. పట్టాలు లేని భూములన్నీ స్వాధీనం చేసుకుంటామని హెచ్చరికలు చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల చర్యలతో తమ భూములు గుంజుకుం టారేమోనని ఆదివాసులందరూ అభద్రతలో ఉన్నారన్నారు. పోడు భూముల సమస్యపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకో వాల్సి ఉంది. కానీ ఫారెస్ట్ అధికారులు అప్పటిదాకా ఆదివాసులను కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2005 అటవీ హక్కుల చట్టాన్ని, 1/70 చట్టం, పెస చట్టం, సుప్రీంకోర్టు సమతా జడ్జిమెంట్, ఐదవ షెడ్యూలు చట్టాలను అమలు చేయాలని, ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో కందకాలు తవ్వడాన్ని వెంటనే నిలిపివేసి, పోడు సాగు భూలన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఆదివాసులను గొట్టికాయలు అన్న నెపంవేసి సాగుపోడు భూములను గుంజుకోవడానికి నిలిపివే యాలని, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు కరెంటు ఇంటి పనులు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇరవెండి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

**బూర్గంపహాడ్ మహా:** ఇరవెండి ప్రాథమికొన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదుల పరిస్థితి, హాజరు రిజిస్టర్లు, పరిశుభ్రత వంటి అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన సర్పంచ్, భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, భోజనం శుభ్రంగా, సమయానికి వడ్డించాలని ఉపాధ్యాయులకు మరియు వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ, “విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్య రెండూ సమానంగా ముఖ్యమైనవి. పాఠశాలలో భోజనం నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదు” అని అన్నారు. అవసరమైతే మెనూ అమలు పై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ,పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.





## పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**మహా దుమ్ముగూడెం:** పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మొదటి ర్యాంకు తీసుకుని రావాలని నారాయణరావుపేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ విద్యార్థులతో అన్నారు. బుధవారం నారాయణ రావు పేట ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భద్రాచలం ఐటీడీఏ నుంచి పంపించిన స్టడీ మెటీరియల్, పరీక్ష పరికరాలను విద్యార్థులకు హెచ్ఎం కుంజ శ్రీనివాస్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదినారాయణ విద్యార్థులతో మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ పాఠశాల పదో తరగతి ఫలితాలలో మన పాఠశాల రాష్ట్ర, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలని, అందరూ కష్టపడి చదివి రాణించాలని పదో తరగతి విద్యార్థుల భవిష్యత్ను నిర్ణయించే కీలక దశ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు దొర కోటేశ్వరరావు మల్లం వెంకటేశ్వరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ - మోటార్ సైకిల్ ఢీకొని మహిళ మృతి

మహా దుమ్ముగూడెం: సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ని ఢీకొనడంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన సంబదించిన స్థానికులు, పోలీసు వారు అందించిన వివరాల ప్రకారం.. చర్ల మండలం బిఎస్ రామయ్య నగర్ గ్రామానికి చెందిన కొట్టెం రాజు ౦/శీ రాములు తన భార్య కమల (30) కొడుకు సతీష్ తో కలిసి దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలో గల వారి బంధువుల దగ్గరికి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ములకపాడు క్రాస్ రోడ్డు సమీపంలో భద్రాచలం నుంచి చర్ల వైపు వెళు ్తన్న సిమెంట్ లోడు లారీ యొక్క డ్రైవర్ ఆ జాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న రాజు మోటార్ సైకిల్ ఢీకొనడంతో రాజు, భార్య కమల రోడ్డుపై పడగా లారీ కమల తలపై నుండి వెళ్లడంతో ఆమె తల నుజ్జు నుజ్జు అవ్వడంతో అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంతో ఒకసారిగా భయభ్రాంతులకు గురైన స్థానిక ప్రజలు చిన్నపిల్లడైనా కొడుకు సతీష్ అమ్మ అమ్మ అంటూ రోదిస్తుంటే



చలించిపోయారు.లారీ డ్రైవర్ షేక్ జాన్ పాషా శివలింగపురం గ్రామం మణుగూరు మండలం గా తెలిసింది.మృతురాలి అత్త పార్వతి ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమిత్రి మండల కమిటి ఎన్నిక



నేలకొండపల్లి, మహా: గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షుడు గా గునగంటి రామమూర్తి గౌడ్, ఉపాధ్యాక్షు లు గా పోలంపల్లి వీరయ్య, గడ్డం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి గా దంతాల రవిగౌడ్, కార్యదర్శులు గా బీసు వీరయ్య గౌడ్, అధికార ప్రతినిధి గా కొండా ధనయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గా అనంతు నాగేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సమ్మెట యుగంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు నియమాకపు . పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో చావా ముత్యాలరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోదండరామ్ రాక



నేలకొండపల్లి, మహా: తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరామ్ గురువారం నేలకొండపల్లి లో పర్యటించనున్నట్లు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పేర్కో న్నారు. మండల కేంద్రంలో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...పర్యటన వివరాలను వెల్లడించారు. టీజేఎస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జరిగే ర్యాలీ లో పాల్గొంటారని తెలిపారు. కూసుమంచి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన జెండా ను ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ప్రకటించారు. 11 గంటలకు నేలకొండపల్లి లో జరిగే పాలేరు నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. కోదండరామ్ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్కుమార్, జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## పెట్రోల్ బంకు ధ్వంసం ఘటనలో ఆరుగురు అరెస్టు..



మణుగూరు, మహా: మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగరం గ్రామంలో ప్రభుత్వ గిరిజన సహకార సంస్థకు చెందిన పెట్రోల్ బంకును ధ్వంసం చేసిన ఘటనలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. 8వ తేదీ ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు పోలీసులు వేగవంతంగా విచారణ జరిపి ఘటనకు సంబంధించి విజయనగరం గ్రామానికి చెందిన పాయం దని అన్వేష్, గనిబోయిన సాత్విక్, తాటి సాగర్, కంటెం భాస్కర్, గనిబోయిన నగేష్, కూరం వంశీ లను నిందితులుగా గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ సీఐ నాగబాబు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా దర్యాప్తులో ఉన్నాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండండి

మణుగూరు, మహా : జాతీయ కార్మిక సంఘాలు ఈ నెల 12వ తేదీన చేపట్టనున్న ఒక్కరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు దూరంగా ఉండాలని సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ప్రధాన నిర్వాహక అధికారి దుర్గం రామచందర్ కోరారు. బుధవారం జీఎం కార్యాలయంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2025--26 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధన దిశగా సింగరేణి ముందుకు సాగుతోందని, ఈ సమయంలో సమ్మెలు చేపట్టడం వల్ల ఉత్పత్తి ప్రక్రియకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. సమ్మెకు సంబంధించిన డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోనివి కావని, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించాల్సిన అంశాలని పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని సమస్యలైతే చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమని ఆయన అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయడం ద్వారా లాభాల బోనస్, పనితీరు ఆధారిత బోనస్ చెల్లించడంతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని, మిగిలిన 23 మిలియన్ టన్నుల లక్ష్య సాధనకు వచ్చే రెండు నెలలు కీలకమని చెప్పారు. ఇంకా 49




రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, మట్టి తొలగింపు పనుల్లో మణుగూరు ఏరియా కొంత వెనుకబడి ఉందని తెలిపారు. విద్యుత్ కేంద్రాలు, హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలకు బొగ్గు సరఫరా నిరంతరాయంగా కొనసాగాలంటే సమ్మెకు దూరంగా ఉండటం అవసరమని అన్నారు. సమ్మె నిర్వహిస్తే సంస్థకు సుమారు రూ.77 కోట్ల ఉత్పత్తి నష్టం, కార్మికులకు సుమారు రూ.12 కోట్ల వేతన నష్టం సంభవిస్తుందని జీఎం రామచందర్ వివరించారు. కాబట్టి సింగరేణి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు దూరంగా ఉండి యథావిధిగా విధులకు హాజరై సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం సందర్శించారు. కొత్తగూడెం, ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందో బస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.



# పుర పోరు ప్రశాంతం



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్గా అప్గ్రేడ్ ఆయన తరువాత తొలిసారిగా కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఎలాంటి అల్లర్లు, అవాంచనీయ సంఘటనలు లేకుండా కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పాల్వంచలోని 27 డివిజన్లో, సుజాతనగర్లో 4 డివిజన్లు, కొత్తగూడెంలోని 29 డివిజన్లో ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుండి ఓటర్లు స్వచ్ఛందంగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్న తీరు కనిపించింది. పోలింగ్ బూతుల వద్ద బారులు తీరిన దృశ్యాలు ఎక్కడ కనిపించలేదు. నేరుగా వెళ్లి సునాయసంగా ఓటు హక్కు వినియోగించున్నారు. రీ పోలింగ్కు అవకాశం లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నాయకుల మధ్య వాగ్వివాదం...

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ చిట్టి రామవరంలో కాంగ్రెస్, సిపిఐ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోటీలో ఉన్న అభ్యర్థి భర్త పోలింగ్ బూత్ లోకి వెళ్లడాన్ని సిపిఐ నాయకుడు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. ఈ విషయంలో అభ్యర్థి భర్తకి ఇరువురి మధ్య మాట పెరిగి తోపులాట వరకు దారితీసిందని స్థానికులు తెలిపారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న పోలీసులు రంగ ప్రవేశంతో ఇరువురు మధ్య వాగ్వివాదం చల్లబడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఇదే డివిజన్ పరిధిలోని బూత్లోకి ఎర్ర చొక్కా వేసుకున్నాడని పోలింగ్ బూత్లోకి పోలీసులు అనుమతించకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పోలీసుల తీరును నిలదీశారు. నేరుగా డిఎస్పికి ఫోన్ చేసి ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని సున్నితంగా సూచించిన తీరు సంచలనం రేపింది.

## పోలింగ్ సరళి పరిశీలించిన నాయకులు..

కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఆయా డివిజన్ల పరిధిలో ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పర్యటించి ఎన్నికల సరళి ఓటర్లను, నాయకులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు ఆయా డివిజన్లలో పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఉండి ప్రచారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కార్మిక సంఘాల నాయకులు, తదితరులు ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపుకు పోలింగ్ బూత్ సమీపంలో ప్రచారంలో ఉన్నారు. మొత్తంగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బీఆర్ఎస్. బిజెపి, జనసేన, ఇతర జాతీయ పార్టీల అభ్యర్థులు తొలిసారి జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీలో పాల్గొన్నారు. ఈ నెల 13న జరిగే ఓట్ల లెక్కింపుతో కార్పొరేషన్పై ఏ పార్టీ జెండా ఎగురవేస్తుందో తెలుస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, సిపిఐ జెండా ఎగురవేస్తామని, గులాబీ శ్రేణులు గులాబీ జెండా ఎగురవేస్తామని ఆయా పార్టీల ముఖ్య నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఫలితాల కోసం ఎదురుచూపు...

పోరు ముగిసింది. ఫలితాల కోసం ఎదురు చూడాలి. ఈనెల 13న జరిగే ఓట్ల లెక్కింపుతో అభ్యర్థుల జాతకాలు బయటపడనున్నాయి. తొలిసారిగా జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని ఏ పార్టీ అదిరోహించనుందో వేచి చూడాల్సిందే.



# 73.33 శాతం పోలింగ్ నమోదు

**భద్రాద్రి, బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 73.33 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని మూడు అర్బన్ లోకల్ బాడీల పరిధిలో మొత్తం 106 వార్డులు, 288 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,85,348 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 88,738 మంది, మహిళలు 96,572 మంది, ఇతరులు 38 మంది ఉన్నట్లు వివరించారు. సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 1,35,910 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అశ్వరావుపేట మున్సిపాలిటీలో మొత్తం 16,850 మంది



ఓటర్లలో 12,839 మంది (76.20 శాతం) ఓటు హక్కు వినియోగించుకోగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లలో 99,992 మంది (74.19 శాతం) ఓటు వేశారు. యెల్లందు మున్సిపాలిటీలో 33,723 మంది ఓటర్లలో 23,079 మంది (68.44 శాతం) ఓటు హక్కు వినియోగిం



చుకున్నట్లు తెలిపారు. పోలింగ్ సమయం సాయంత్రం 5 గంటలకు ముగిసినప్పటికీ, అప్పటికే పోలింగ్ కేంద్రాల లోపల క్యూలో నిలుచున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్



ప్రక్రియ పూర్తైన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సంబంధిత స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద తగిన భద్రతా సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని వెల్లడించారు.

మహా పత్రిక
ANN తెలుగు




# ఓటేసిన కలెక్టర్

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన గళాన్ని వినిపించడానికి ఓటు హక్కు శక్తివంతమైన సాధనం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు విద్యుత్ భద్రతా ఏర్పాట్లు అవసరమైన సిబ్బంది నియామకం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వృద్ధులు వికలాంగులు ప్రత్యేక అవసరాలు ఉన్న ఓటర్ల కోసం వీల్‌చైర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చివరి నిమిషం వరకు వేచి చూడకుండా త్వరితగతిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# సింగరేణి కొత్త సీఎండిగా బుద్ధప్రకాష్

## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

**కొత్తగూడెం, మహా:** సింగరేణి పూర్తిస్థాయి సీఎండీగా జ్యోతి బుద్ధప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. సింగరేణి సంస్థ సీఎండీగా 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ శాఖలో కార్యదర్శిగా సేవలందించిన డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను ఆ బాధ్యతల నుంచి బదిలీ చేసింది. సింగరేణి సీఎండిగా ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వహిస్తున్న కృష్ణ భాస్కర్ ను ఆ బాధ్యతల నుంచి విడుదల చేశారు. డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలనా రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి. జిల్లా కలెక్టర్‌గా, ఎన్నికల విభాగంలో ఉన్నత బాధ్యతలు నిర్వహించారు. రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేశారు. వైద్య విద్యాభ్యాసం కలిగిన అధికారి అయినా, పరిపాలనా సేవల్లో సమర్థుడిగా గుర్తింపు పొందారు. కొంత కాలంగా సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీ లేకపోవడంతో పరిపాలన, బొగ్గు ఉత్పత్తి పై ప్రభావం పడుతోంది. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండిని నియమించడం ద్వారా, బొగ్గు ఉత్పత్తి, ఆర్థిక నిర్వహణ, సంస్థాగత నిర్ణయాల్లో స్పష్టత, స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యంగా భావిస్తున్నారు. ఆయనతో పాటు తెలంగాణ ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.

# క్లీన్ స్వీప్

**ఖమ్మం, భద్రాద్రి మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 7 మున్సిపాలిటీలు ఉండగా.. వాటన్నింటిని అధికార పార్టీనే హస్తగతం చేసుకునే అవకాశముందని ట్రెండ్స్ చెబుతున్నాయి. ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉండడమే కాంగ్రెస్‌కు కలిసొచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 18 నుంచి 20 స్థానాలు, బీఆర్‌ఎస్‌కు 5 నుంచి 6 స్థానాలు, సీపీఐకి 4 నుంచి 5, సీపీఎం, బీజేపీలకు ఒక్కో స్థానంలో గెలిచే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. మధిరలో ఉన్న 22 స్థానాల్లో కాంగ్రెస్ 13 నుంచి 14, గులాబీ పార్టీకి 5 నుంచి 6, సీపీఐ, సీపీఎం, బీజేపీలో ఒక్కో స్థానాన్ని గెలిచే అవకాశాలున్నాయి. వైరాలో 20 వార్డుల్లో కాంగ్రెస్ 8–9, బీఆర్ఎస్ 6–7, బీజేపీ 0–1, సీపీఐ 0–1, సీపీఎం 1–2 స్థానాల్లో విజయం సాధిస్తుందని ట్రెండ్స్ చెబుతున్నారు. ఇక కల్లూరు మున్సిపాలిటీలోని 20 స్థానాల్లో 15–16 స్థానాలు అధికార పార్టీకి, 4 నుంచి 5 స్థానాల్లో కారు పార్టీ గెలుస్తుందని సర్వేలో తేలింది. సత్తుపల్లిలోని 23 స్థానాల్లో కాంగ్రెస్ 16–18, బీఆర్ఎస్ 4–6 చోట్ల గెలుస్తుందని అంచనా వేశారు. ఇల్లందులో 24 స్థానాలు ఉండగా.. ఇక్కడ 13 నుంచి 15 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ఇక బీఆర్ఎస్‌కి 3–5, సీపీఐ –1, ఇతరులు 0–3 చోట్ల గెలిచే అవకాశాలు ఉన్నాయి. అశ్వారావుపేటలో మొత్తం 22 స్థానాల్లో కాంగ్రెస్ 13–15 గెలుచుకుంటుందని,



బీఆర్ఎస్ 6 నుంచి 8, సీపీఐ 0–1, ఇతరులు 0–1 స్థానాలు దక్కించుకుంటారని సర్వేలు చెబుతున్నాయి. మధిర, వైరా, సత్తుపల్లి ఛైర్మన్ స్థానాలు జనరల్ మహిళకు రిజర్వ్ కాగా.. కల్లూరు ఎస్సీ మహిళకు, ఇల్లందు బీసీ మహిళకు రిజర్వ్ అయ్యాయి. ఏదులాపురం ఛైర్మన్ స్థానం ఎస్సీ రిజర్వుడు అయితే, అశ్వారావుపేటను జనరల్ కోటాకు కేటాయించారు. కొత్తగూడెం కార్పోరేషన్ లో కాంగ్రెస్ 35 నుండి 40 స్థానాలు గెలుస్తుందన్న అంచనాలున్నాయి. మొత్తంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మునిసిపాలిటీలు , కార్పోరేషన్ లోనూ కాంగ్రెస్ హవా కనిపించింది. బీఆర్ఎస్ నేతలు పోరాడినా కాంగ్రెస్ జోరు ముందు నిలబడలేకపోయారు. కొత్తగూడెం లో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎంపీ రవిచంద్ర, వైరాలో పువ్వాడ, మధిరలో నామా గట్టి ప్రయత్నాలు చేశారు.

# అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల ప్రక్రియ అంతటా శాంతిభద్రతలు కాపాడుతూ అశ్వారావుపేట పోలీసులు సమయస్ఫూర్తితో విధులు నిర్వహించారు. కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగాయి. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయడంతో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల నిర్వహణలో సమర్థంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి అభినందించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు పూర్తవడంపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

